# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం18 జులై 2024 పేజీలు : 12

Digital Edition


## బోనమెత్తిన మంత్రి సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బోనం ఎత్తారు. నేడు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ పరిధిలోని కాశిబుగ్గలో గల బీరన్న దేవాలయాన్ని ఈరోజు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి బోనమెత్తుకొని, సందడి చేశారు. స్థానిక నాయకులు, కార్య కర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు.



## రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



రైతు దేశానికి వెన్నెముక.. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తి కల్పించి, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు, అసలు జరగదు అని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే, ఈనాటి మన సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకుని అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## మూడు చోట్ల కొత్త విమానాశ్రయాలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలుగుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికి కూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్..

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



కువైట్లో వేధింపులకు గురై దుర్భర జీవితం గడుపుతున్నానంటూ ఓ తెలుగు కార్మికుడు సోషల్ మీడియాలో పెట్టిన వీడియోపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. ఎట్టకేలకు తన మాటను నెలబెట్టుకున్నారు. ఏపీ ప్రభుత్వం చొరవతో కువైట్లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామానికి చెందిన శివ కువైట్ నుంచి తన స్వగ్రామానికి చేరుకున్నారు. తనకు సాయం చేయకపోతే చావే దిక్కంటూ బాధితుడు సామాజిక మాధ్యమంలో వీడియో పోస్ట్ చేసిన విషయం విదితమే. నెల రోజుల ముందు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏజెంట్ సాయంతో కువైట్ వెళ్లిన శివను అక్కడ పని పేరుతో హింసకు గురి చేశారు. దీంతో తనను కాపాడాలని, లేకపోతే మరణమే శరణ్యం అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. ఈ పోస్టు మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఎంబసీని సంప్రదించి శివను ఇండియాకు రప్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శివను ఇండియాకు రప్పించేలా ఏర్పాట్లు చేయడంతో సురక్షితంగా సొంత గ్రామానికి చేరుకున్నాడు. శివ సేఫ్ ఇంటికి చేరడంతో కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేష్, చంద్రబాబు, పవన్కు శివ, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. శివ సురక్షితంగా ఇండియాకు చేరుకోవడంపై మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.

## రేవంత్ రెడ్డిని మెచ్చుకున్న వెంకయ్య నాయుడు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్




మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిని మెచ్చుకున్నారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను స్వచ్ఛమైన తెలుగులో జారీ చేయడటం పట్ల వెంకయ్య నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. మాజీ ఉప రాష్ట్రపతి పోస్ట్ పై స్పందించిన రేవంత్ రెడ్డి వెంకయ్య నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలాసంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహపరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీచేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తూనే ఉన్నాను. తెలంగాణప్రభుత్వం తొలిసారి తెలుగులో, అందులోనూ రైతుల రుణమాఫీమార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడంఅభినందనీయం. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడువారికి సులువుగా.అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు,పరిపాలనకు సంబంధించి ఇతర సమాచారం ఉండాలని నేనుఎప్పటినుంచో చెబుతున్నాను. ప్రజల సౌలభ్యానికిప్రాధాన్యమిస్తూ తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకుతెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గాంధీ కుటుంబం మాట ఇస్తే అదిశిలాశాసనం

### ఆగస్టులోపే 3 విడతల్లో రుణమాఫీ పూర్తి చేస్తాం

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



ఆగస్టులోపే 3 విడతల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రుణమాఫీ నిధులు విడుదల చేస్తామని చెప్పారు. తొలి విడతగా రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలకు నిధుల విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోపు రూ. 1. 5లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఆగస్టులో రూ. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని సీఎం వివరించారు.ప్రజాభవన్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలతో సీఎం రేవంత్రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " ఆగస్టు 15లోగా 66 రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం. ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ రూ. 28వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు. రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆయన మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యత. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని అన్నారు.ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ను దేశం అనుసరించేలా ఉండాలి. నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తున్నాం. రూ. 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళతాయి. నెలాఖరులోగా రూ. లక్షన్నర వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తాం. ఆగస్టులోగా రూ. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేసి ఆ ప్రక్రియను పూర్తి చేస్తాం. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. అందుకే ఏక మొత్తంలో రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే రుణమాఫీ. మనం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించండి.

# బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

కండక్టర్ చంద్రయ్య
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని ముజహిద్ పూర్ గ్రామంలో బుధవారం నాడు కండక్టర్ చంద్రయ్య ఒక ప్రకటన చేశారు గురు పౌర్ణమి సందర్భంగా పరిగి నుండి అరుణాచలం వెళ్లే భక్తులకు పరిగి డిపో నుండి గురు పౌర్ణమి అరుణాచలం దేవస్థానం కు సూపర్ లగ్జరీ బస్సు వేయడం జరిగింది ఈ బస్సు వయా కాణిపాకం గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం చేరుకుంటుంది దర్శనం అనంతరం తిరిగి పరిగికి వస్తుంది టికెట్ ధర ఒక్కరికి 4000 రూపాయలు ఒక బస్సుకు 30 మంది వెళ్లవచ్చు పరిగి డిపోకు బస్సు వస్తుందని అని 19,07,2024 నాడు బయలుదేరి తిరిగి 21.07.2024 నాడు తిరిగి పరిగి డిపో కి బస్సు చేరుకుంటుందని చంద్రయ్య తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ విధంగా తెలియజేశారు.

## అందుబాటులో ఉన్న మున్సిపల్ ఆఫీస్ ను అందని దూరలకు తరలించొద్దు...

పోతరవేని క్రాంతి – బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 17



మంథని మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ వాడ లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వారిచే నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి అమృత్ 2 పథకంలో భాగంగా ఇంటింటికీ తాగునీటిని అందించాలానే గొప్ప సంకల్పంతో వాటర్ ట్యాంక్ నిర్మాణంకు గాను శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కు మంథని ప్రజల పక్షాన ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము...దీనిలో భాగంగా వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని మున్సిపల్ ఆఫీస్ స్థల మార్పిడికి నిర్ణయం తీసుకున్నట్టుగా చెప్పారు మంథని ప్రజలకు అందుబాటులో ఉండి పాలనకు సౌకర్యార్థం గా ఉన్న మున్సిపల్ ఆఫీస్ ను మంథని ప్రజానీకానికి దూరంగా ఏర్పాటు చేయడం సరియైనది కాదు ..కొత్త మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిననాటి నుండి ఇప్పటివరకు సుమారు 5 నుండి 10 లక్షల రూపాయల ఆధునీకరణ పనులు జరిగి ఉన్నాయి..కేవలం రెండు మూడు నెలల వ్యవదిలో దానిని సమూలంగా స్థల మార్పిడి చేయాలి అన్న ఉద్దేశం తీసుకురావడంలో వారి ఉద్దేశ్యం ఏంటో స్పష్టంగా తెలియపరచాలి అదేవిధంగా ఇన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి మున్సిపల్ కార్యాలయాన్ని ఎక్కడికి మార్చాలి అనుకుంటున్నారో ఈ సమావేశంలో చెప్పి ఉంటే బాగుండేది... అంతేకాకుండా ప్రస్తుతం మంథని శివారులో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ మాతాశిశు సంక్షేమ దవాఖాన ఆవరణలో ఉన్నదని పలుమార్లు సునీల్ రెడ్డి నాయకత్వం లో భారతీయ జనతా పార్టీ పక్షాన అక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తీసివేయాల్సిందిగా గతంలో పలుమార్లు కోరియున్నాము మళ్లీ ఎక్లస్పూర్ శివారులోనే ఏర్పాటు చేస్తాము అంటున్నారు దావఖానా ఆవరణలో మరియు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉన్నటువంటి ప్రదేశం లో నిర్మించాలని కోరుతున్నాము...అంతేకాకుండా ప్రతి వర్షాకాలం కేంద్ర ప్రభుత్వం అందించిన నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసినటువంటి మాతా శిశు సంక్షేమ దావఖానా ఆపదలోనే ఉంటుంది వీలైతే దానిని పునరుద్ధరించడంలో మంత్రివర్యులు వెను వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది...ఇట్టి విషయాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాత మాత్రమే మున్సిపల్ ఆఫీస్ మార్పు అనేది జరగాలని భారతీయ జనతా పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ప్రజా గొంతుక జూలై 17 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

దమ్మపేట మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ సమావేశంలో.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అవుతుందని ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మీనమేషాలు లెక్కపెట్టకుండా బేషరతుగా అమలుకు పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఆ పార్టీ మండల కమిటీ సమావేశం లింగాలపల్లి గ్రామంలో జరిగింది అనంతరం కార్యకర్తలతో కలిసి డిమాండ్స్ తో కూడిన కర పత్రాన్ని ఆవిష్కరించారు.అందులో వారు పాల్గొని మాట్లాడుతూ.రైతాంగ రుణాలు రద్దు చేయడంతో పాటు వారికి కొత్త రుణాలు ఇవ్వాలని పంటల బీమా పథకం జూలై ఆగస్ట్ నెలలో అమలు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని వాస్తవ స్వాగదారులందరికీ రైతు భరోసా అందించాలని ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు,ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు,ఇల్లు,రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు,ఉచిత వైద్యం మరియు ఉచిత విద్య తదితర హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఆరు గ్యారెంటీల ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 న మండల కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని అదేవిధంగా ఈనెల 29 న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలను ప్రజలు పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు తొడం దుర్గమ్మ,పార్టీ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు మండల నాయకులు బండి ఆదినారాయణ,కేసరి వెంకటేష్,తామా రాముడు,కుంజా కాంతారావు,కాకా రమేష్,కొండ్రు లక్ష్మి,వాడ గిరి,సున్నం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలి

యాదాద్రి భువనగిరి జులై 17 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తెలంగాణ. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే 24 నుండి జరిగే. అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే ఆలస్యమైందని వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేసి తెలంగాణ సాధకులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని ఆయన అన్నారు మంత్రులు ప్రకటిస్తున్నట్లుగా అమరుల కుటుంబాలతో ఉద్యమ సాధకులకు కూడా 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

## కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వ్యాపారం మొదలు పెట్టిన మొట్టమొదటి మహిళ చేటామోని.రాజేశ్వరి కుమార్





స్వయంకృషితో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ రంగంలోఅభివృద్ధి చెందుతున్న పెద్దపులినాగారం గ్రామ మహిళలు"
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై17 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారంలో బుధవారం రోజున ఉదయం మహేశ్వరం మండలం నాగారం గ్రామం ఎన్టీఆర్ తండాలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ షాప్ సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో క్రాంతి మేడం మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో పెద్దపులి నాగారం గ్రామంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరంలో నేర్చుకొనితమ సొంత కృషితో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ కొనుక్కొని వ్యాపారం మొదలు పెడుతున్న మొదటి మహిళ చేటమోని రాజేశ్వరి కుమార్ బాగా అభివృద్ధి చెందాలని కొనియాడారు.....ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ సార్. రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా.ట్రైనింగ్ మాస్టర్ మల్లెల.సబిత పెద్దపులినాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ డ్వాక్రా స్వయం సహాక సంఘాల అధ్యక్షురాలు మరియు చైర్మన్ అమీర్పేట స్రవంతి. తదితరులు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు



## ఆర్ఎంపీలకు గుర్తింపు

ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

(ఆత్మకూర్ ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు , ఆర్ ఎం పి , పి ఎం పి లకు శిక్షణ ఇచ్చి వారికి గుర్తింపు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు . అప్పట్లో మాకు శిక్షణ ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తింపు పత్రాలు ఇచ్చే సమయానికి వారు అకాల మరణం చెందారు . వారి మరణించిన తరువాత ప్రభుత్వాలు మారాయి గాని గ్రామీణ వైద్యులకు మాత్రం న్యాయం జరగలేదని అన్నారు . గుర్తింపు పత్రాల విషయంలో జాప్యం జరిగింది అని మళ్ళీ ఇన్నాళ్లకు రేవంత్ రెడ్డి రూపంలో వై ఎస్ ఆర్ కనిపిస్తున్నారని మళ్ళీ మా కోసం బతికి వచ్చినట్టు ఉంది అని అన్నారు .

## రేపి రైతుల రైతుల ఖాతాలో రుణమాఫీ నిధుల జమ, ఎమ్మెల్యే బాలు నాయక్



ప్రజా గొంతుక జూలై 18, డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

రైతులందరికీ శుభవార్త తొలివిడతగా ఈనెల 18వ తేదీన అర్హులైన రైతులందరికీ లక్ష రూపాయల మేరకు రుణమాఫీ నిధులు జమ కానుంది.భూమి పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ అమలు.కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.రుణ మాఫీకి రేషన్ కార్డు నిబంధన పెట్టారన్న అంశంపైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారని ఆయన పేర్కొన్నారుపాస్ బుక్ ఆధారంగానే ప్రతి రైతు కుటుంబానికి రూ. 2 లక్షల పంట రుణం మాఫీ వర్తిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుకుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారని రైతులెవ్వరు కూడా రుణమాఫీపై అధైర్య పడవద్దు అని ఆయన స్పష్టం చేశారూ. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ పూర్తి కానుంది. రేషన్ కార్డు లేని ఆరు లక్షల 70 వేల రైతులకు కూడా రుణమాఫీ వర్తిస్తుంది. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అదేవిధంగా వ్యవసాయం చేసే రైతులకు రైతు భరోసా ఇచ్చే కార్యక్రమం అమలు చేయబోతుంది. చింతపల్లి మండలం మల్లారెడ్డి పెల్లిలో 33/11 కె.వి సబ్ స్టేషన్ మరియు కుర్మేడ్ గ్రామానికి 33/11 కె.వి ఇవ్వడం జరిగింది.ఈ విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు దేవరకొండ నియోజకవర్గం లో చేయడం జరిగింది.



## అవినీతి అక్రమాలకు మారుపేరైన పుట్టమధు మా నాయకులను విమర్శించడం దొంగ దొంగన్నట్లు ఉంది




ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 17

మంథని ప్రెస్ క్లబ్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలి ప్రసాద్,వొడ్నాల శ్రీనివాస్,ఎరుకల ప్రవీణ్,నూకల బానయ్య,మంథని సత్యం, ఆర్ల నాగరాజు మాట్లాడుతూ..అవినీతి అక్రమాలకు మారుపేరైన రాజకీయ నిరుద్యోగి పుట్టమధు మా నాయకులను విమర్శించడం దొంగ దొంగన్నట్లు ఉందిమంత్రి శ్రీధర్ బాబు మీలాంటి దొంగలను దృష్టిలో పెట్టుకొని చెప్పారు. ఎవరు బెదిరించిన డబ్బులు ఇచ్చి పనుల్లో నాణ్యత లేకుండా చేయొద్దు అని తెలపడం జరిగింది అట్టి విషయన్ని వక్రీకరించి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారునువ్వు,నీ కుటుంబ సభ్యులు,నీ భార్య,నీ అల్లుళ్ళు,నీ తమ్ముడు కమీషన్లు కక్కుర్తి పడే మిషన్ కాకతీయ, భగీరథ, రోడ్లు, బ్రిడ్జి ల పనుల్లో కాంట్రాక్టర్లు ను బెదిరించి కోట్ల రూపాయల సంపాదించింది వాస్తవం కాదా నీ యొక్క ఇల్లు రాజాగృహాల కట్టుకుంటే సరిపోదు ప్రభుత్వ, మున్సిపల్ భవనాలు కూడా అత్యంత హంగులతో నిర్మించాలి అనేది మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆలోచన...!బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి హక్కుల ద్వారా ఏ వ్యక్తి ఎక్కడైనా పోటీ చేసే హక్కు హక్కు ఉంది.నువ్వు పదవి కోసం కమాన్ పూర్ పోయినావు. నువ్వు స్థానికత గురించి చెప్పడం ఏంది...? కెసిఆర్ గజ్వేల్ లో పుట్టడా? కేటీఆర్ సిరిసిల్ల లో పుట్టడా?ఎవరైనా ఎక్కడ నుంచి అయినా పోటీలో ఉండొచ్చుశ్రీధర్ బాబు కు ఒక్క ఓటు వేస్తే ఆ ఒక్క ఓటుతో ఇద్దరు అన్నదమ్ములు ప్రజలకు పగలు రాత్రి అనే తేడా లేకుండా వారి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రజల మరియు కార్యకర్తల కోసం అనుక్షణం పని చేస్తున్నారు అనేది నువ్వు ఓర్వలేకపోతున్నావు అని అన్నారు నువ్వు 2014లో ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత కాంట్రాక్టర్లు అందరినీ పిలిచి బెదిరింపులకు పాల్పడి కమిషన్లు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారుదొంగే దొంగ అన్నట్లుగా ని వ్యవహారశాలి ఉన్నది నీకు దమ్ముంటే ఆధారాలతో ప్రజల ముందుకు నిరూపించాలని సవాల్ విసిరారు. పుట్టా నిజం గా నువ్వు నీతివంతుడి అయితే అసలు నీ సంపాదన ఎట్లా సంపాదించినవు....నువ్వు కమీషన్లు తీసుకున్నావు కాబట్టే ఇవాళ నీకు అలాంటి ఆలోచనలు కలుగుతా ఉన్నాయి....?మంథని మున్సిపల్ ఆఫీస్ ని మున్సిపల్ పరిధిలో వైభవంగా అన్ని అధునాతన సౌకర్యాలతో నిర్మించడం కోసం శ్రీధర్ బాబు కలెక్టర్ కు అనువైన స్థలం కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ప్రజల ఆహ్లాదం కోసం స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపట్టాలని అన్నారు,మంథనిలో ఉండే ప్రతి ఒక్కరూ దాని వినియోగించుకునేలా రూపొందించాలని శ్రీధర్ బాబు అన్నారని నాయకులు తెలిపారు.అదే స్విమ్మింగ్ పూల్ ఫ్రెండ్స్ క్లబ్ లో మీరు పెట్టారు దాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నాయకులు ప్రశ్నించారు. మరియు అది క్లబ్లో సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని నాయకులు అన్నారు. రాజ్యాంగబద్ధంగా నియమించబడ్డ మంత్రి వర్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ను ఎమ్మెల్యేలు అని ఏకవచనంతో సంబోధించడం నీ అహంకారానికి, అవివేకానికి నిదర్శనం అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి మున్సిపల్ ఆఫీస్ కూడా నిర్మించలేని నువ్వు, అభివృద్ధి జరుగుతుంటే అడ్డుకోవాలని చూస్తే ఉరుకునేది లేదని నాయకులు హెచ్చరించారుఈ కార్యక్రమంలో పొలు శివ, బూడిద శంకర్, జనగామ నర్సింగరావు, పేరవేన లింగయ్య, గోటికర్ కిషన్ జి, ఐలి శ్రీనివాస్, పర్శావెన మోహన్ యాదవ్, ఆర్ల నారాయణ,పార్వతి కిరణ్, కందుకూరి రామ్మూర్తి, రేపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్, హుస్సేన్అనే ముస్లింవీరుల త్యాగమే మొహరం పండుగ

పెద్దపులి నాగారం గ్రామంలో కులమతాలకు అతీతంగా మొహరం పండుగ వేడుకలు
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై17/24 (చిక్కిరి శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామంలో ఉదయం 4 గంటల నుండి నందిపల్లి గ్రామంలో ఉన్నటువంటి సవారి వచ్చి పెద్దపులి నాగారంలో ఉన్న సవారిలాలతో హిందువులు మరియు ముస్లింలు అందరూ కలిసి వేడుకలు జరుపుతూ... అక్కడి నుండి పెద్ద గోల్కొండ గ్రామం నుండి నందు పల్లి మీదుగా తిరిగి పెద్దపులి నాగారం గ్రామంలో సాయంత్రం 5 గంటల సమయంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం మొక్కలు సమర్పించుకోవడం జరుగుతుందిహసన్ హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమాన్ని మొహరం.. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో హసన్ హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే మొహరం... ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో దీనిని జరుపుకుంటారు పది రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఇస్లాంలో కు సంబంధించిన ప్రవర్చనాలు మహమ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి. హిజ్రీ శకం ప్రకారం మొహరంను మొదటి నెలగా పరిగణిస్తారు. చంద్రుడి కలల ఆధారంగా ఈ మాసానికి ఈ మాసంలోని పదవ రోజులకు చాలా ప్రాముఖ్యం ఉంది ఆ రోజు ఆఘూర అంటారు. అఘూర గురించి ఎంతోమంది మహనీయులు ఎన్నో విషయాలు తెలియజేశారు మొహరం నెల పదో రోజు నా పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో పెద్ద ఎత్తున హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు గుర్తుగా పంజా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు మొహరం అనేది వాస్తవానికి పండుగ కాదు ఇస్లాం క్యాలెండర్ ప్రకారం తొలి మాసాని మోహరంగా నెలగా పిలుస్తారు అయితే ఈ నెలలోని పదో రోజుకు ఓ ప్రత్యేకత ఉంది. ఆయన ప్రతిపాదనలు తోసిపుచ్చి మహమ్మద్ ప్రవక్త ధర్మం కోసం అన్యాయాలను అక్రమాలను నరసించారు. పాలితులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని. జనమంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త మరణాంతరం హజ్రత్ అబూబకర్ సిద్ధిక్,అజిత్రోహల్లి, హజ్రత్ ఉమర్ సైతం సూపర్ పాల అందించారు అయితే వీరి తర్వాత వచ్చిన మావియా చక్రవర్తి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు అనంతరం అజిత్ తనను తాను కలిపాషా ప్రకటి ంచుకుని రాక్షసుల పాలన సాగించాడు. దీంతో అతడి దురాగాతలను హజ్రత్ హుస్సేన్ ఎదిరించి ప్రజల పక్షాన నిలిచాడు. శాంతి కోసం హుస్సేన్ చేసిన ప్రతిపాదనలను యాజిద్ తోషిపుచ్చి యుద్ధం ప్రకటించాడు మొహరం నెల ఒకటో రోజున ఇరాక్ లో అర్బాలో మైదానంలో యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో అజిత్ సైతం హుస్సేన్ తో పాటు అతని కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురి చేసి మహిళలను పసి పిల్లలను సైతం వాసవికంగా హతమార్చింది మొహరం నెల 10వ రోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమామ్ సైతంను శత్రు సైతం చుట్టుముట్టింది ప్రార్థనలో భాగంగా సజ్జ చేస్తున్న సమయంలో భూములపై అంచడంతో వెంటనే శత్రు సైన్యం హుస్సేన్ ను శిరస్సును ఖండించింది హుస్సేన్ తలతో సైతం ఊరేగుతూ విజయోత్సవం జరుపుకుంటుంది. అప్పటి సంప్రదాయాలు శత్రువుల చేతిలో 70 మంది వరకు మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు అమరులు అయితారు. ఈ సందర్భంలో హజ్రత్ హుస్సేన్ తెగకు శాపం పెడతారు. ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వద్దని అల్లాను ప్రార్థిస్తూ ప్రార్థనలను విడుస్తాడు. యుద్ధానుతారం యాజిద్ తెగకు చెందినవారు పచ్చతాపం చెంది దేవుడా మేము తప్పు చేసాం దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మా చేతులతో హతమార్చం కాబట్టి మమ్మల్ని మన్నించగలమని గుండెల మీద చేతులతో బాధపడుతూ బిగ్గరగా ఏడుస్తూ నిప్పుల పై నడుస్తారు. అప్పటినుంచి ప్రారంభం అయిన సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులు అయినా సందర్భంగా వారికి సంతాపంగా ఆరవాసులు రెండు రోజులపాటు ఉపవాస దీక్ష పాటిస్తారు. మొహరం నెలలోని 10 11 రోజులలో ఉపవాస దీక్ష పాటించడాన్ని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు మొహరం నెలల్లో ముస్లింలు తమ ఇళ్లల్లో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. ఇస్లాంను వ్యాపింప చేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు సంతాపం తెలిపే ఉద్దేశంతో దీన్ని ప్రకటిస్తారు.

## చెన్నారంలో ఘనంగా మొహర్రం వేడుకలు






ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మానవ హక్కుల కోసం,న్యాయం కోసం,ధర్మం కోసం,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,కర్బాలా మైదానంలో జరిగిన పవిత్ర యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనువడు హజ్రత్ ఇమాం హుస్సేన్ నాయకత్వంలో 72 మంది సైన్యంతో కలిసి విరోచిత పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసి,వీర మరణం పొందిన రోజు ,ఇస్లామిక్ క్యాలెండర్ లో మొదటి నెలలో వచ్చే ఈ మొహర్రం 10 రోజుల పాటు నిర్వహించిన వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో చెన్నారం సర్పంచ్ షేక్ మస్తాన్ మత పెద్దలు షేక్ ఈసుబ్ మీయా పెద్ద మధార్ సాబ్ మధార్ ఖాన్ మొహీద్దీన్ అస్సాన్ పెద్ద సైదులు అన్వర్ పాషా హుస్సేన్ ఖాజా మునీర్ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరు ప్రాజెక్ట్ ను సందర్శించి న డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో తాలిపేరు ప్రాజెక్ట్ ను సందర్శించి,డ్యాం నీటి సామర్థ్య పెరగడం వలన గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.తాలిపేరు ప్రాజెక్టు ఆఫీసుని సందర్శించి సీసీ కెమెరాలు పర్యవేక్షించారు.దిగువన ఉన్న గ్రామాలకు ముందస్తుగా సమాచారాన్ని తెలియజేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గాజుల భీమయ్య మరణం బాధాకరం



ప్రజా గొంతుక జూలై 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండపట్టణంలోని గణేష్ నగర్ కాలనీకి చెందిన గాజుల భీమయ్య మరణించిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ పట్టణంలోని వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్వారితో పాటు పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏక కాలంలో పంట రుణ మాఫీకి కృషి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి ( ఆత్మకూరు ఎం )



ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన ఏక కాలంలో 2లక్షల పంట రుణ మాఫీనీ అమలు చేసేందుకు సర్వం సిద్ధం చేసిన ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డికి , జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి నియోజక వర్గ ప్రజల గొంతుక , ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి మరియు క్యాబినెట్ మంత్రులకు , శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## బహుజన చక్రవర్తి పండగ సాయన్న

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో తెలంగాణ పేదల పెన్నిధి పాలమూరు ముద్దుబిడ్డ పండగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ నిర్వహించినారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాలమూరు జిల్లా నవాబుపేట మండలం మెరుగుకొని పల్లిలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుండే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమార్కుల అక్రమ సొమ్మును దోచి పేదప్రజలకు పంచిన మహాయోదుడని 150 సంవత్సరాల క్రితమే సమ సమాజం గురించి అలోచించి అమలు పరిచిన మహావ్యక్తి యొక్క జీవితచరిత్రను పాఠ్యాంశముగా చేర్చాలని అన్నారు. ముఖ్యంగా ట్యాంకుబండ్ పై పండుగ సాయన్న విగ్రహాన్ని పెట్టాలని పండుగ సాయన్న జయంతి,వర్ధంతిలను అధికారికంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీలకు సంబందించిన నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఆర్ జి ఏ ఇండియా మార్కెటింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు నూతన కార్యాలయం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆర్ జి ఏ ఇండియా మార్కెటింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ జి ఏ మార్కెటింగ్ లిమిటెడ్ సీనియర్ టీం లీడర్ ఇంజనీర్ ఏనుగుల శంకర్ రావు అన్నారు. ఆర్ జి ఏ ఇండియా మార్కెటింగ్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని మెట్రో ఆసుపత్రి సమీపంలో బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్ జి ఏ సంస్థ సహాయం చేయడానికి నిరుద్యోగులకు సహకరించటానికి కట్టుబడి ఉందని మంచి భవిష్యత్తును సృష్టించుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి ఏ ఇండియా మార్కెటింగ్ లిమిటెడ్ సిబ్బంది సామ సైదిరెడ్డి, కుమార్ స్వామి, మాన్ సింగ్, విక్రమ్ రాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## భవాని పై మోపిన రౌడీషిట్ ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి.మాల్లురి సుగుణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మహిళలకు తగిన రక్షణ కల్పించాల్సిన వారే రౌడీషీటు ఓపెన్ చేయడాన్ని ప్రగతిశీల మహిళ సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు మాల్లురి సుగుణ ఖండించారు. తక్షణమే ఎం. భవానిపై అక్రమంగామోపిన రౌడీషీటును వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అండగా నిలుస్తామని, వారిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తామని, వారికోసం ప్రత్యేక చట్టాలను అమలు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ అవన్నీ సత్య దూరమని ఈ సంఘటన తెలియజేస్తోంది. మహిళల్లో చైతన్యం, ఆత్మగౌరవం పెంపొందించాలని, అలా చేయడం ద్వారానే మహిళలు తమ సమస్యలను తామే పరిష్కరించుకోగలరని ఆమె అన్నారు. అంతేగాకుండా ధైర్యాన్ని ఇవ్వాల్సిన వారే మహిళలను అణిచివేయడం సరికాదన్నారు.మంచిర్యాల జిల్లా, చెన్నూర్ పోలీస్ స్టేషన్లో పి ఓ డబ్ల్యు నాయకురాలు ఎం. భవానిపై రౌడీషిట్ ఓపెన్ చేయడమంటే మహిళలను, వారి హక్కులను కాలరాయడమే అవుతుందనీ, వారిని భయభ్రాంతులకు గురిచేయడమవుతుందని ఆమె అన్నారు. మహిళలు ప్రశ్నిస్తే వారికి సరైన సమాధానాలు చెప్పాలి కానీ, ప్రశ్నించడమే నేరంగా భావించకూడదన్నారు.ప్రభుత్వ భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడుతున్న వారిపైనా,హత్యలు చేసేవారిపైనా, గూండాలపైన,రౌడీలపైన మోపాల్సిన రౌడీషీట్ను ఒక సాధారణ మహిళపై మోపడాన్ని సమస్త మహిళా సమాజం వ్యతిరేకిస్తుందన్నారు.రియల్ ఎస్టేట్ మాఫీయా చెరువులు, కుంటలు మాయం చేస్తున్నా వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం లేదన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే మహిళలపై రౌడీషీట్ మోపడమంటే ప్రజల పక్షాన నిలబడి గొంతెత్తి ప్రశ్నించే గొంతును నొక్కివేయడమే అవుతుందన్నారు.

## గీత కార్మిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నగేష్ గౌడ్ సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా సంవత్సరం గడుస్తున్నప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్రంలో తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు ఇప్పటివరకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందలేదని వెంటనే నిధులు మంజూరు చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఈ విషయంలో,రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ చూపెట్టి గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులకు తక్షణమే అందించాలని ప్రమాదాల బారిన పడకుండా గీత కార్మికులను కాపాడాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు.

## రుణమాఫీ మాట ఇచ్చాము... నిలబెట్టుకుంటున్నాం



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- రుణమాఫీ మాట ఇచ్చాము... నిలబెట్టుకుంటున్నాం అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు. బుధవారం ఆమె మీకు మీడియాతో మాట్లాడారు. మాట ఇచ్చి నిలబెట్టుకుంటున్నాం అన్నారు. ఎన్నికల్లో ఏకకాలంలో పంట రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం అన్నారు. దీని ద్వారా సుమారు రూ. 31 వేల కోట్ల రైతుల పంట రుణమాఫీ అవుతుందన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ప్రకటించిన తేదీ లోపనే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన రుణ మాఫీ మిత్తీలకు కూడా సరిపోలేదు అని ఆరోపించారు. రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ వర్తిస్తుంది అన్న ప్రచారంలో నిజం లేదన్నారు. రూ. 2 లక్షలకు మించిన రుణం ఉంటే ఆ రైతులు 2 లక్షలకు పైబడివున్న రుణాన్ని మొదట బ్యాంకుకు చెల్లించాలని, ఆ తరువాత అర్హతగల 2 లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకులకు రుణ ఖాతాలకు బదిలీ చేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు ఇవ్వలేదు అని, త్వరలోనే అర్హత ఉన్న ప్రజలందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

## జన్మదిన వేడుక సందర్భంగా రక్తదాన శిబిరం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం%ఞ్వ 17-07-2024
జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి 20 యూనిట్ల రక్తం ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటాపురం వైస్ ఎంపీపీ మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పాల్గొని రక్త దానం చేసిన వారందరికీ సర్టిఫికెట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. జన్మదిన సందర్భంగా చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ పెరకవీధి యూత్ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ రావుల నాని గుండుమల మధు శ్రీనాథ్ చిట్టెం టాకయ్య చిడెం ముత్తయ్య సొసైటి మెంబర్ బత్తుల రేణుకా మాజీ సర్పంచ్ దేవరకొండ ధనలక్ష్మి పల్నాటి ప్రవీణ్ చిట్టెం సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు



ఆరు గ్యారంటీ పథకాలు త్వరలోనే అమలు
రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి
పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుంచి 200 మంది కాంగ్రెస్ లో చేరిక

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు ప్రభుత్వం ఇచ్చేందు కు కట్టుబడి ఉందని త్వరలోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యచరణ ప్రణాళిక రూపొందించారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రమేష్ రెడ్డి నివాసంలో ఆరెగూడెం, దాస్ తండ, పులుగమ వారి గూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల చెందిన కార్యకర్తలు పులగం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్, దురాజ్ పల్లి సమీపంలో ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, పిల్లలమర్రి దేవాలయాలు, నాగులపాడు లో శివాలయం ల, మూసి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా సుందరవణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో గృహాలు లేని వారికి గృహాలు, పాఠశాలలు, రోడ్డు సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వంతో నిధులు రప్పించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏడు లక్షల కోట్లను అప్పుగా కుప్పగా మార్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ,వంటి ప్రాజెక్టులు కూలిపోయే విధంగా శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లో రెండు లక్షల ఉద్యోగాలు అమలు చేసేలా, త్వరలో మెగా డీఎస్సీని విడుదల చేసేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, పెన్షన్లు కూడా అమలు చేస్తామని, గురువారం రోజు లక్షలోపు రుణాలను ప్రభుత్వ మాఫీ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, లింగా నాయక్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, వల్దాస్ దేవేందర్, ముదిరెడ్డి రమణారెడ్డి, ధరావత్ వెంకన్న నాయక్, ప్రముఖ వైద్యులు రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, స్వామి నాయుడు, రమేష్ నాయుడు, పారూఖ్, నేరేళ్లమధు,యాంటీ వెంకన్న, ఉపేందర్, ధర్మా తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన కార్మికుని కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పంప్ హౌస్ వద్ద వాచ్మెన్ గా పనిచేసే మిషన్ భగీరథ కార్మికుడు మద్దిబోయిన సంతోష్ మరణించాడు జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు, మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చర్ల మండలం మిషన్ భగీరథ కార్మికులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఐఎఫ్టియు భద్రాచలం ఏరియా నాయకుడు కొండ చరణ్,మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ భద్రాచలం డివిజన్ నాయకుడు మేడి సుందర్ మాట్లాడుతూ సంతోష్ మరణించడం ఎంతో బాధాకరమని ఆయన మరణం మిషన్ భగీరథ కార్మిక ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు సంతోష్ అత్యంత స్నేహశీలు అని నిరంతరం అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవాడని అన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ప్రభుత్వం మరణించిన మిషన్ భగీరథ కార్మికుడు కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని అన్నారు మరణించిన కార్మికుని యొక్క ఉద్యోగాన్ని ఆ కార్మికుని కుటుంబం లో ఒకరికి ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు మిషన్ భగీరథ కార్మికులు ఐక్యంగా ఉండాలని సంతోష్ కుటుంబానికి అండగా నిలబడాలని అన్నారు అనంతరం సంతోష్ పార్థివ దేఅధికారి సానుకూలంగా స్పందించి వీలైనంత మేరకు సంతోష్ కుటుంబానికి న్యాయం చేసే దానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, వినయ్,రాజేష్,కిరణ్,మరియు నాగరాజు ప్రశాంత్.పవన్.వెంకట్.అరుణ్ బాబు.ప్రశాంతు.కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజన ఉద్యమ నేత పండుగ సాయన్న



బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక బహుజన ఉద్యమ నేత పండుగ సాయన్న జయంతిని బహుజన నాయకులు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెలిమిళ్ళ చంద్ర లింగం,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, మాజీ ఎంపిటిసి చెలిమిళ్ల ఆనందం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు పండుగల సాయన్న అని కొనియాడారు. అలాంటి మహనీయుని అడుగుజాడల్లో నడవవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. దోపిడీ అత్యాచారాలు పెరిగినప్పుడు ప్రజల నుండి వీరులు ఉద్భవిస్తారు. అట్లా ప్రజలు రూపొందించుకున్న నాయకుడు తెలుగోల్ల పండుగ సాయన్నయని అన్నారు. పండుగ సాయన్న పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్హుడ్ గా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు, ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల,సంపన్నుల ఆస్తులను పేదలకు పంచిపెట్టడమే కాకుండా ఆనాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి,వారిని ఎదిరించి,తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని,ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించాడని తెలిపారు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు,భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలకి విద్య,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ అవకాశాలు రావాలంటే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కల్పన ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేపల సంఘం చైర్మన్ కాటన్ పల్లి అంజిలయ్య,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,మండల ప్రధాన కార్యదర్శి పుట్టపాడు శ్రీను,నీరటి కర్ణయ్య,కుసుమ సముద్రం అధ్యక్షులు లాలు,కాటనపల్లి మహిపాల్,సాక్షి విజయ్,పగిద్యాల నరసింహులు,బండవెల్కచర్ల ఆంజనేయులు,సంతోష్ గౌడ్,గొల్ల ఆంజనేయులు,కుసుమ సముద్రం బైరం యాదయ్య,వెన్నచెడు రాజు, డ్యాగ చిన్న మల్కయ్య,ఘట్టనపల్లె లక్ష్మయ్య,వేపూరి నర్సింలు,గుడాల యాదయ్య,మోత్కూర్ చెన్నయ్య, చెల్లాపూర్ సర్వేశం,మ్యకల రామయ్య, బోరకొండ కనకయ్య, కామన్ పల్లి ఆదిత్య, గుడాల రమేష్, జెల్ల బాలు,ఉరడి ఆంజనేయులు,జిల్లెల్ల వెంకటేష్, తిరుపతి, అనిల్,గుడిసె చందు, జిల్లెల్ల లక్ష్మయ్య,బండి అనంతయ్య తదితరులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెంచాలి : మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్

న్యాయ వ్యవస్థ పై న్యాయవాదులు ప్రజల్లో నమ్మకం పెంచాలనిమున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. బుధవారంఅంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కొత్తపెల్లి రంజిత్,బొల్లె రమేష్,అల్లే పురుషోత్తం,అల్లే వనిత,మచ్చ శేఖర్,చిట్యాల నిఖిల్,మాచర్ల స్వప్న,శ్రీలక్ష్మి లను శాలువా,మెమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలను ప్రజలకు వివరిస్తూ న్యాయం కోసం పోరాడాలన్నారు. న్యాయం కోసం వచ్చిన ప్రజలకు అండగా ఉండి న్యాయ సలహాలు అందించి న్యాయం జరిగేలా పోరాటం చేయాల్సిన బాధ్యత అడ్వకేట్ లకే ఉందన్నారు. న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,బొమ్మకంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## మెగావత్ చందు నాయక్ ని పరామర్శించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ

ప్రజా గొంతుక జూలై 17 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పిఏ పల్లి మండలం బాలాజీ నగర్ తండాకు చెందిన మెగావత్ చందు నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు బుధవారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అద్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గౌడ్,మద సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్,రవికుమార్ ,రవి, రమావత్ తలిసిరాం, వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.



# మొహారం శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



మోట కొండూరు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీ జే యూ ) జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులకి మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు . త్యాగానికి ప్రతీక మొహర్రం అని అన్నారు . ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 10 రోజులు జరుపుకునే గొప్ప పండుగ మొహర్రం అని అన్నారు . కుల మతాలకు సంబంధం లేకుండా జరుపుకునే ఏకైక పండుగ మొహర్రం అని గ్రామీణ ప్రాంతాల్లో పీర్ల పండుగ కున్న ప్రత్యేకతే వేరు అని అన్నారు . పీర్ల పండుగ వచ్చిందంటే చాలు బడి బంద్ చేసి రోజంతా పీర్ల తోనే గల్లీ గల్లీ తిరిగే వాళ్ళమని బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు . పీర్లతో తిరుగుతుంటే ఆ సంతోషం సరదా మాటల్లో చెప్పలేమని అన్నారు .

# ఎర్రుపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో మేకల రమేష్



ప్రజా గొంతుక న్యూస్/ మధిర

ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మేకల రమేష్, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ప్రధాన అనుచరుడుగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క గెలుపు కోసం రాంబాబు తో పాటు కృషిచేసి మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో డాక్టర్ కోటా రాంబాబు తో పాటు ఖమ్మం జిల్లా ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపు కోసం కృషిచేసి అన్ని పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ముందుకు వెళుతున్న మేకల రమేష్ కు యూత్ కాంగ్రెస్ పదవి ఇస్తే బాగుంటుంది అని మండల కాంగ్రెస్ కార్యకర్తలు కూర్చున్నారు. ఇట్టి విషయంపై పెద్దలు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెద్దలు తుమ్మల నాగేశ్వరరావు కోటా రాంబాబు మండల పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మేకల రమేష్ పేరును పరిశీలించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుచున్నారు.

# నాడు.. రేవంత్, సీతక్కలను.. సచివాలయంలోకి రానిచ్చారా ?

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రొటోకాల్ గురించి ఇప్పుడు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు.. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు అమలు చేశారా అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ ప్రశ్నించారు.ఎంపీ హెూదాలో రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే హెూదాలో సీతక్కలను కనీసం సచివాలయంలోకి రానిచ్చారా అన్నారు. తాము ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నామంటున్న కేటీఆర్.. గతంలో ఇతర పార్టీలకు చెందిన 60 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నప్పుడు ఎంతకు కొనుగోలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సాంకేతిక అంశాల ఆధారంగానే విద్యుత్తు కొనుగోళ్లపై వేసిన విచారణ కమిషన్ చైర్మన్‌ను మార్చాలంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, గులాబీ తమ్ముళ్లు దీన్ని చూసి సంబరపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుంటే.. బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అయన అన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని రైతుల ఎప్పటికీ మరిచిపోలేరని అయన అన్నారు.

# న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో తెల్లం వెంకట్రావు కు వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సీతారామ ప్రాజెక్ట్ నీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికి అందలి కానీ ఆ నీరు బయట ప్రాంతాలకుతరలించాలని,సూస్తున్నారనీ ఏజెన్సీ మండలాలపై ముగ్గురు మంత్రులు వివక్షత విడనాడాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్లు 16 మండలాలు ఏజెన్సీ వి ఉంటే కొత్తగా వచ్చిన డిజైన్లు ఒక్క మండలం కూడా నీరు లేదని దీని ద్వారా నీటిని ఖమ్మం ప్రాంతానికి తరలించడం కోసం ఈ ముగ్గురు మంత్రులు పని కట్టుకొని పనులు మొదలు పెట్టించారని, దీనివలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైనటువంటి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని టేకులపల్లి మండలం రోళ్ళపాడు చెరువు రిజర్వాయర్ గా మార్చాలని బయ్యారం చెరువును రిజర్వాయర్ గా మార్చాలని దీనితో ఏజెన్సీ మండలాలు సస్యశ్యామలంగా మూడు పంటలు పండుతాయని తక్షణమే సీతారామ ప్రాజెక్టునీరుని ఏజెన్సీ మండలాలకు అనుసంధానం చేయాలని ఎమ్మెల్యేలను మంత్రులను కోరుతున్నామని దానిలో భాగంగా పూర్తిగా ఏజెన్సీ నియోజకవర్గం అయినటువంటిఇల్లెందు,భద్రాచలం,పినపాక ఎమ్మెల్యేలు శ్రద్ధ చూపి ఇక్కడ ఉన్నటువంటి రైతుల్ని ఆదుకోవాలని బీడుగా మారిన పోడు భూములకి సాగునీరు అందించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో తోటమళ్ళ సతీష్,శ్యాంసుందర్ రాజు. రమేష్.సమ్మయ్య.కనక





# రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :



ఇది రైతు రాజ్యం. రైతు దేశానికి వెన్నెముక. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తి కల్పించి, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.రూ.లక్ష రుణం ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు. అసలు జరగదని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే, ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యింది. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సహకరించపోయినా రైతాంగానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం. ఆగష్టు 15వ తేదీ లోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ అంతకంటే నెల రోజుల ముందుగానే హామీని నిలబెట్టుకుని రైతన్నల విషయంలో తమ నిబద్ధతను చాటుకున్నామన్నారు. జూలై 18వ తేదీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, రైతు ఋణ ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజుగా అభివర్ణించారు. 16 సంవత్సరాల క్రితం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి సంబంధించి 72 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు, వడ్డీలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. లాభసాటిగా మారాలితెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అభిప్రాయపడ్డారు. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం దండుగా కాదు పండుగ అనే విధంగా పరిస్థితిని మారుస్తున్నామని రైతన్న కష్టాలు కడతేర్చాలని నడుంబిగించామన్నారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నది. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది. వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదన్నారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పం. రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుంది. రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు.

# ఘనంగా కట్ట పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల అశోక్ రోడ్ లో బుధవారం కట్ట పోచమ్మ ఆలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినారు ఆషాఢమాసం పురస్కరించుకుని బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. హమాలివాడ లోని హనుమాన్, సాయిబాబా ఆలయం నుంచి మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్ర జరిపారు. ఈ జాతరలో జోగిని శ్యామల, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ దంపతుల తనయుడు చరణ్ రావు, కోడలు. శైలేఖ్య బోనం ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం పోచమ్మకు బోనం సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ జాతరలో మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆందోల్ మైసమ్మ దేవస్థానం నందు బోనాలోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానము యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం,దండు మల్కాపురం గ్రామ వద్ద 19వ బోనాలోత్సవము కార్యక్రమం తేదీ 20/7/2024 శనివారం వారం నుండి తేదీ 22/7/24 సోమవారం వరకు నిర్వహించుటకు గాను ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లు,కరపత్రములను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చే దేవాలయము వద్ద ఆవిష్కరించబడినదని కార్యనిర్వాహన అదికారి మోహన్ బాబు ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పార్థులు కాగలరని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి బుర్ర స్వామి గౌడ్ ముదిగొండ రమేష్ గుండు శ్రీహరి గౌడ్ చట్టంపల్లి జంగయ్య విడుదల విజయ్ గంగాధర్ గణేష్ అత్తాపురం అంజిరెడ్డి సిల్వర్ రవీందర్ గుర్రం పోచయ్య మీసాల బాలమణి గుండ్ల చంద్రశేఖర్ కంచర్ల ప్రవీణ్ రెడ్డి బాలగోని శ్రీకాంత్ మరియు దేవస్థానం స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ జూలై 17 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో కొద్దిరోజుల కిందట ఉద్దగిరి ఎల్లయ్య మరణించడం జరిగింది వారి కుటుంబానికి భరోసాగా నిలవడానికి నిమ్మల ఎల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు నిమ్మల శోభన్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్ నిమ్మల నరేష్ గౌడ్, మస్కు పెద్ద నరసింహ, మస్కు బుచ్చయ్య, మస్కు ముత్యాలు, బాలకృష్ణ గౌడ్, కొరబోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# కళ్యాణ లక్ష్మీ,చెక్కుల పంపిణీ

# కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తహసీల్దార్ కార్యాలయంలో 17 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నరసింహారావు,ఆర్ ఐ,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు

# సద్వినియోగం చేసుకోవాలి



వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ నగరాలకు చెందిన దవకానాల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద వృద్ధాశ్రమంలో హైదరాబాద్కు చెందిన కంచి కామకోటి వారి శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆర్గనైజర్ బాలరాజు మాట్లాడుతూ ఆసుపత్రి ఆధ్వర్యంలో 30 లక్షలు కంటి ఆపరేషన్లు ఐదు కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హైదరాబాద్కు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించే నెల తరువాత మళ్లీ వచ్చి వారిని పరీక్షించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వివేకానంద వృద్ధాశ్రమం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తల్లాడ కృష్ణ మూర్తి, ట్రెజరర్ బండి శ్రీనివాస్, కొత్త మల్లికార్జున్, కోటగిరి రాధాకృష్ణ, పైడిమర్రి కేశవులు, డాక్టర్లు రిషాయ్, వేదిక, పార్వతి, గోల్డెన్, సందీప్, తదితరులు ఉన్నారు.

# ఆబాది జమ్మికుంటలో అంగరంగ వైభవంగా బీరప్ప బోనాలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:





జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో గొల్ల కురుమ కులస్తులు తమ ఆరాధ్య కుల దైవమైన బీరప్ప దేవునికి డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ, మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకొని దేవాలయంలో మొక్కులు సమర్పించారు. అనంతరం బీరప్ప దేవాలయ ఆవరణలో కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరినీ చల్లగా చూడు తండ్రి అని బీరప్ప దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ గొల్ల కురుమ కులస్తులు, కుల పెద్ద మనుషులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషా కిరణ్ కి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి. మురళి .

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ....



ఎన్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలువాయి ఉషా కిరణ్ కు ఏకలవ్య ఫైనాన్స్ కార్పొరేషన్ కి చైర్మన్గా నియమించాలని ఆ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రుద్రాక్ష మురళి ప్రధాన కార్యదర్శి ఎన్ లింగస్వామి కోరారు బుధవారం విలేకరులతో మాట్లాడారు

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరుకల జాతి అభివృద్ధికి గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర – బిజెపి రాష్ట్ర –%దీ=బా% పార్టీలపై రాజీలేని ఉద్యమ పోరాటాలు చేసి,జాతి, సంక్షేమ, అభివృద్దులకు తోడ్పాటు అందిస్తున్న విద్యావేత్త, మృదుస్వభావి, సేవాతత్పరుడు.. అయినా ఎన్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలువాయి ఉషా కిరణ్ ను ఏకలవ్య ఫైనాన్స్ కార్పొరేషన్ కీ చైర్మన్గా నియమించి ఎరుకల జాతీ ఆత్మగౌరవం, అభివృద్ధికి తోడ్పడగలరని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కోరుతున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అందుబాటు లో ఉన్న నాయకుల సమావేశం హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు పైన రైతులకు ఉన్న అపోహలు తొలగించాలని ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకే అవుతుందని రేషన్ కార్డుతో సంబంధం లేదని రైతులకు తెలియజేయాలని గ్రామంలో అర్హత కలిగిన వారికి అతికొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు అదే విధంగా ఇందిరా డైరీ డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రెండు గేదెల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుంది అదేవిధంగా నూతన రేషన్ కార్డులుమంజూరు చేయడం జరుగుతుంది కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం ఇప్పటికే 500 కి గ్యాస్ సిలిండర్ ఉచిత బస్సు సౌకర్యం ఉచిత విద్యుత్ పథకాలు ప్రజలకు అందుతున్నాయి మరికొద్ది రోజుల్లో అర్హత కలిగిన ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున ఆర్థిక సహాయం చేయడానికి కూడా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసింది ఈ పథకాలను గ్రామంలోని ప్రజలకు వివరించి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.!

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితల ప్రణవ్.


ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేస్తున్నారనీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారనీ తెలిపారు. లక్ష రూపాయల రుణమాఫీ ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుంది కాబట్టి ఈ కార్యక్రమము విజయవంత చేసేందుకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశామన్నారు. రైతు ఉత్సవాల సంబరాలలో భాగంగా రైతులకు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేస్తారనీ, హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతు వేదికలకు వచ్చిన రైతులతో రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జిగా తాను కూడా పాల్గొంటానని వొడితల ప్రణవ్ తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్

# బత్తుల శ్రీశైలం గౌడ్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సొంత డబ్బుల తోటి పీర్ల కొట్టం పనులు పూర్తి చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం గౌడ్.చౌటుప్పల మున్సిపాలిటీలో 19వ వార్డులో మిగిలిపోయిన పీర్ల కొట్టం పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం గౌడ్ 94 వేల రూపాయలతో పూర్తి చేయడం జరిగినది. మొహరం పండుగ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం గౌడ్ ను ,ముజావర్ ఎండి బాబా మరియు పీర్ల పండుగ నిర్వాహకులు ఘనంగా సన్మానించడం జరిగినది. మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ చౌటుప్పల్ గ్రామంలో 100 సంవత్సరాల నుండి కూడా కుల మతాలకు అతీతంగా ఒకే ఒక్క తీర్థం లాగా జరిగే పండుగ పేర్ల పండుగ అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పాశం రామరాజు తోరుపునూరి మల్లేశం పల్చం సత్యం,పల్చం శ్రీను మునుకుంట్ల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చింతకింది అంజయ్య ఉడుగు ఇస్తారి శంకరయ్య సైదులు కార్తీక్ కృష్ణయ్య వీరమల్ల శీను చింతకింది జంగయ్య జానీ మలిగే లింగస్వామి మలిగే రమేష్ ముజావర్ ఎండి బాబా ఎండి మున్నా అంతటి నరేష్ ఉడుగు రమేష్ డాకోజీ అజయ్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సబావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ, వెల్దండ మండలం ఎ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో తేది 19-07-2024 నుండి 28-07-2024 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ చైర్మన్ సు%శీ%కీ రెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న, ఉచిత కంటి వైద్య శాస్త్ర చికిత్సను కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండల%శీ%లోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రంగాపూర్ లోని ఎస్సార్ ట్రేడర్స్ మిల్లులో టాస్క్ ఫోర్స్ సివిల్ సప్లై అధికారుల దాడులు



14,805 క్వింటాళ్ల ధాన్యం పక్కదారి పట్టించిన రైస్ మిల్లు యజమాని.. డబ్బులు చెల్లిస్తామని బాండ్ రాసిచ్చిన మిల్లు యజమాని.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలోని ఎస్సార్ ట్రేడర్స్ మిల్లులో టాస్క్ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యాన్ని సదరు రైస్ మిల్లు యజమాని పక్కదారి పట్టించినట్లు టాస్క్ ఫోర్స్ సివిల్ సప్లై అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి బాకీ ఉన్న ధాన్యం 14,805 క్వింటాళ్ల ధాన్యం వ్యత్యాసం ఉందని అధికారులు గుర్తించి కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేయగా, బాకీ ఉన్న ధాన్యానికి డబ్బులు లేదా ధాన్యం ఇస్తామని లిఖితపూర్వకంగా ఎస్సార్ ట్రేడర్స్ రైస్ మిల్ ఓనర్ బొబ్బల రాజిరెడ్డి అధికారులకు రాసి ఇవ్వడంతో అధికారులు కొంత గడువు ఇచ్చి వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ హుజురాబాద్ పట్టణంలో పలువురు రైస్ మిల్లు యజమానులు సీఎంఆర్ ధాన్యాన్ని యదేచ్ఛగా సొంతానికి వాడుకొని కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుని, తిరిగి ప్రభుత్వానికి బియ్యంగా లేవీ ఇవ్వకుండా కోట్లాది రూపాయలు కాజేయడం గత కొన్నేళ్లుగా అలవాటుగా మారింది. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటే గాని భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని పలువురు భావిస్తున్నారు.

# ప్రత్యేక పూజల లో పాల్గొన్న సివిల్ జడ్జి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట లోని శివాలయంలో (బొమ్మల గుడి) హుజరాబాద్ ఫస్ట్ క్లాస్ సివిల్ జడ్జ్ పద్మసాయిశ్రీ ప్రత్యేక పూజలు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా శివాలయాన్ని దర్శనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను అన్నపూర్ణ సేవా సమితి వారు ఘనంగా సత్కరించారు.

# రుణమాఫీ సంబరాలలో పాల్గొనండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం. తేదీ 18/7/20204 గురువారం రోజున మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషములకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ లబ్ధిదారులతో రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మన మండలంలో కుంట్ల గూడెం రైతు వేదిక జై కేసారం క్లస్టర్ నందు మాట్లాడుతారు కావున మండల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు రుణమాఫీ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని రుణమాఫీ సంబరాలలో పాల్గొని విజయవంతము చేయవలసిందిగా ఒక ప్రకటనలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలియజేశారు.

## వృక్ష సంయుత వ్యవసాయం ప్రోత్సాహం



ప్రజా గొంతుగా జూలై 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

వృక్ష సంయుత వ్యవసాయంను ప్రోత్సాహిస్తున్న ఐటీసీ బంగారు భవిష్యత్తు.ములకలపల్లి మండలం లోని గుండాలపాడు గ్రామంలో రైతులకు వృక్ష సంయుత వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పిస్తూ.భూమిలో ఏక పంట కు బదులుగా రెండు పంటలను పండించుకుంటే రెండు పంటల నుండి ఆదాయం పొందవచ్చు అని వివరిస్తూ జమాయెల్ మొక్కలను అగ్రో మోడల్ గా నాటడం జరిగింది.ఈ వృక్ష సంయుత వ్యవసాయం వలన ఏక కాలంలో ద్వి పంటల నుండీ ఫలసాయం పొందవచ్చు అని తద్వారా రైతుకు అధిక ఆదాయాలు వస్తాయని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు ఐసీసీ ఎం ఎస్ కె మేనేజర్ జయప్రకాష్,సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీశ్,ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రంగారావు,కమ్యూనిటీ ఆర్గనైజర్ సమ్మయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

మేకల రమేష్ కాంగ్రెస్ నాయకులు....
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ మీడియాతో మాట్లాడుతూ. ఇది రైతు రాజ్యం రైతు దేశానికి వెన్నెముక ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తి కల్పించి, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు.రూ.లక్ష రుణం ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు. అసలు జరగదని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే, ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు.
గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యింది. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సహకరించపోయినా రైతాంగానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం. ఆగష్టు 15వ తేదీ లోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ అంతకంటే నెల రోజుల ముందుగానే హామీని నిలబెట్టుకుని రైతన్నల విషయంలో తమ నిబద్ధతను చాటుకున్నామన్నారు. జూలై 18వ తేదీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, రైతు ఋణ ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజుగా అభివర్ణించారు. 16 సంవత్సరాల క్రితం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి సంబంధించి 72 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు, వడ్డీలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. లాభసాటిగా మారాలితెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలని మేకల రమేష్ అభిప్రాయపడ్డారు. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం దండుగా కాదు పండుగ అనే విధంగా పరిస్థితిని మారుస్తున్నామని రైతన్న కష్టాలు కడతేర్చాలని నడుంబిగించామన్నారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నది. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది. వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదన్నారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పం. రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుంది. రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు.

## మాధకద్రవ్యాలు నిర్మూలనకు జిల్లా వ్యాప్త ఉద్యమం



సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం దెందుకూరు గ్రామంలోగల శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం నిర్ణయాలను పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ క్రింది నిర్ణయాలను తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థి యువకులను సమీకరించి పెద్ద సంఖ్యలో గంజాయి గుట్కా మరియు ఇతర మాదక ద్రవ్యాల పట్ల అవగాహన సదస్సులు వాటి వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలియజేశారు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని అధికారుల పర్యవేక్షణ కొరవడితోంద ని ప్రభుత్వం మాటలు తప్ప చాతల శూన్యంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడం కోసం సాయుధ పోరాట వారసత్వం గల గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించాలని స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి ఆందోళనలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధం కావాలనిసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో చేయాలని నిర్ణయించినట్లు కార్మికుల రైతాంగ వ్యవసాయ కూలీల పేద ప్రజల సమస్యలను గుర్తించి జిల్లాలో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాచర్ల భారతి బుగ్గ వీటి సరళ వై విక్రమ్ భూక్య వీరభద్రం బొంతు రాంబాబు ఎర్ర శ్రీకాంత్ చింతలచెరువు కోటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.కల్లూరి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత వారం ఖరోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయని ముఖ్యంగా భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు బాగా చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దోమల వల్ల డెంగ్యూ అనేక విష జ్వరాలు వస్తాయని అధికారులు వెంటనే స్పందించి భద్రాచలం పట్టణంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రతి కాలనీలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భద్రాచలం అన్ని కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లాలని అన్నారు అదేవిధంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డెంగ్యూ మరియు విశ జ్వరాలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే,కుక్కిరేణి అశోక్ కుమార్,కంభంమెట్టు శ్రీనివాస్,సాగర్, మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రులు

దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి





కడ్తాల్ మండలం జమ్ముల బావి తండాలో చెంచులకు 26 వ్యవసాయ పంపుసెట్లను పంపిణీ చేసిన మంత్రి జూపల్లికృష్ణారావు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాల భవనాన్ని భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు, కార్యక్రమంలో భాగంగా భవనాన్ని ప్రారంభించి అనంతరం మండలంలోని జమ్ముల తండాలో 26 మంది రైతులకు వ్యవసాయ పంపు సెట్లను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని, 35 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నస్పూర్
ఆర్ఎంపి, పిఎంపిల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలత

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి, పిఎంపిలకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని చెప్పినందుకు గాను, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం నస్పూర్ లో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దొంతుల మొండయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యల రాజు, నస్పూర్ టౌన్ గౌరవ అధ్యక్షులు అటకం శ్రీనివాస్, అద్యక్షులు పరుష సతీష్, ప్రధాన కార్యదర్శి బియ్యాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బిరుదుల ప్రశాంత్, ఉప ప్రధాన కార్యదర్శి బొద్దున శ్రీధర్, ఈసీ నెంబర్ అశోక్, అసోసియేషన్ కమిటీ సభ్యులు, ఎనగందుల శ్రీనివాస్, కె. శ్రీనివాస్, సిహెచ్. మహేష్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లక్షలోపు రుణమాఫీ కార్యక్రమం ప్రారంభం

డిజిటల్ వీడియో ద్వారా వీక్షించే అవకాశం
రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనగలరు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 17/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో రేపు గురువారం రోజున జరగబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించు కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు నేరుగా పెద్దకాడపాక గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించగలరని రైతులందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు

## ఘనంగా పండుగల సాయన్న జయంతి వేడుకలు



పురపాలక చైర్మన్ ముకుందా అశోక్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పండుగల సాయన్న జయంతి వేడుకలుప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ పండుగల సాయన్న ముదిరాజ్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో జగన్మోహన్ ముదిరాజ్ హనుమంత్ ముదిరాజ్ రామస్వామి ముదిరాజ్ నాగేశ్వర్ ముదిరాజ్ ముకుంద శేఖర్ ముదిరాజ్ బుచ్చయ్య ముదిరాజ్ దవాఖాన కృష్ణ ముదిరాజ్ ఉప్పరి శివకుమార్ ముదిరాజ్ దోమ శ్రీశైలం ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ హరి నారాయణ ముదిరాజ్ కుందేళ్ళ శ్రీశైలం ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ రవి ముదిరాజ్ ఆర్ వెంకటేష్ ముదిరాజ్ బాలరాజ్ ముదిరాజ్ వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎంఈఓ హరిచంద్ర అద్వకేట్ ఆనంద్ గౌడ్ రామకృష్ణ ఆనంద్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి తిరిగి అప్పగించిన ఎస్ఐ మధుబాబు.



ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ గల సెల్ ఫోన్ ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐ ఈయర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రెస్ చేసి బుధవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది. తను. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చారిత్రాత్మకం

అసెంబ్లీ ఎన్నికలలో రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడిన రేవంత్ సర్కార్
రైతును రాజు చేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ అంతిమ లక్ష్యం
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నల హర్షం
జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్, రాహుల్ నాయక్





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని దీప్ల నాయక్ తాండాకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్,రాహుల్ నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే రైతు రాజ్యమని అన్నారు.రైతు దేశానికి వెన్నెముక ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తి కల్పించినదని అన్నారు.ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఇది కేవలం రేవంత్ రెడ్డి సర్కార్ కు మాత్రమే సాధ్యమని కొనియాడారు.రూ.లక్ష రుణం ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు.అసలు జరగదని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే,ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని తెలిపారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సహకరించకపోయినా రైతాంగానికి మాత్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నదని అన్నారు.ఆగష్టు15వ తేదీ లోగా రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు.కానీ అంతకంటే నెల రోజుల ముందుగానే హామీని నిలబెట్టుకుని రైతన్నల విషయంలో తమ నిబద్ధతను చాటుకున్నారు. జూలై 18వ తేదీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని,రైతు ఋణ ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజుగా అభివర్ణించారు.16 సంవత్సరాల క్రితం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి సంబంధించి 72 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు,వడ్డీలను మాఫీ చేసిందని మరొక్కసారి గుర్తు చేశారు.తెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలని అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయం దండుగా కాదు పండుగ అనే విధంగా పరిస్థితిని మారుస్తున్నామని రైతన్న కష్టాలు కడతేర్చాలనే ఉద్దేశ్యంతో రైతన్నల కొరకు రేవంత్ సర్కార్ నడుంబిగించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నది. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు,రాష్ట్రము బాగుంటుంది.వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదన్నారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అన్నారు.రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుందని రైతును రాజు చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు.

## ఉప్పల్ కేకేఆర్ గార్డెన్ లో తెలంగాణ స్టేట్ లెవెల్ కుంగ్ఫూ,కిక్‌బాక్సింగ్,కరాటే,పోటీలు జరిగాయి.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం



ఉప్పల్ కేకేఆర్ గార్డెన్ లో తెలంగాణ స్టేట్ లెవెల్ కుంగ్‌ఫూ,కిక్‌బాక్సింగ్,కరాటే,పోటీలు ఎస్.హెచ్.ఐ.ఎఫ్.యు:షిబు మాస్టర్ వి.ఫ్రాన్సిస్ వ్యవస్థాపకుడు %ఉ% ఏ ఐ కె ఎఫ్ డబ్ల్యూ ఎస్ ఏ అధ్యక్షుడు,శ్రీహరి జాదవ్ (3వ బ్లాక్ బెల్ట్) తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరిగాయి.ముఖ్య అతిథులుగా:ఎం.పి.ఆర్.మందముల్ల పరమేశ్వర్ రెడ్డి (ఉప్పల్ కన్‌స్టెన్సీ ఇంఛేంజ్),రజిత పరమేష్ పేశ్వర్ రెడ్డి10వ డివిజన్ కార్పొరేటర్ ఉప్పల్,గొరిగె మహేష్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల్,విజయ లక్ష్మి 21వ డివిజన్ అధ్యక్షురాలు బోడుప్పల్, అడ్వకేట్ జి.శ్రీకాంత్ గౌడ్,నరసింహారావు,పోతిగంటి అరుణ్,చౌదరి సంతోష్ కుమార్,మల్లికార్జున్,రవి కిరణ్ చౌదరి పాల్గొన్నారు. ఈవెంట్ మాస్టర్లుగా గౌరవ్ శర్మ,రంజిత్.కుజుర్,మద్ది,కోనే సూరిబాబ్,ఎస్.మాణిక్యం రెడ్డి,సోలంకే,సంతోష్ స్టాలవాడే,భాస్కర్ పిలనే,క్యోషి శశ్వత్ కుమార్, మరియు పర్యవేక్షకులుగా మౌనిష,మోక్షశ్రీ,నవీన్ యాదవ్,ప్రణవ్ చౌదరి,ఆరిష్ గౌడ్ పాల్గొన్నారు.విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు.ఈ పోటీలను జూనియర్స్,సబ్ జూనియర్స్,గ్రాండ్ ఛాంపియన్‌షిప్ మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఫంక్షన్ హాల్,భోజనం,పువ్వులు మరియు వాటర్ అందజేసిన పెద్దలకి ధన్యవాదాలు తెలియజేసిన మాస్టర్.






## యాదాద్రి లో ఈనెల 19 జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సు ను జయప్రదం చేయాలి



ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జీ పడిదల రవి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఈ నెల 19 న యాదాద్రి జిల్లా లోని లక్కీ ఫంక్షన్ హాల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఎమ్మార్పీఎస్ సదస్సు ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ పడిదల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ లు పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో జరిగిన జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ రాష్ట్ర స్థాయి సదస్సు కు జిల్లా నలు మూలల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల నుంచి అధిక సంఖ్య లో పాల్గొని సదస్సు ను జయప్రదం చేయాలనీ కోరారు. అలాగే బీజేపీ మాదిగలకు చేసిన ద్రోహం అంత ఇంత కాదని మన ఓట్ల తో గెలిచి మన మీదే పెత్తనం చేలా ఇస్తున్నారని మాదిగలను విభజించి పబ్బం గడుపు తున్నారని అన్నారు. ప్రభుత్వం రాక ముందు వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట తప్పిన బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలని మాదిగ లు మాదిగ ఉపాకులా లు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసీ గురుకుల పాఠశాల లో చదువు కునే విద్యార్థుల కు రక్షణ లేకుండా పోయిందని రెండు నెలల్లో ఎనిమిది మంది విద్యార్థులు మరణించడం విచాకరమని దీనికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ఐఏఎస్ స్థాయి ఆఫీసర్ తో విచారణ జరిపించి గురుకుల పాఠశాల కు సంబందించిన సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య, గౌరవ అధ్యక్షులు దుబ్బ రమేష్, చింత సైదులు, నాగరాజు, భరత్, రాజేష్, వినోద్, కందుల పవన్, మహేందర్, తమన్, ప్రవీణ్, పర్షి, చింటూ, నాని, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై డివిజన్ వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేసిన ఆర్ఎంపీ గ్రామీణ వైద్యులు



ఆర్ఎంపి సంఘం హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ
ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు బుధవారం ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (ఆర్ఎంపి- ఏ)హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర మంత్రులు జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని అధ్యయనం చేసి అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం పట్ల ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలోని 60 వేల మంది ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వపరంగా న్యాయం జరిగే విధంగా అధికారిక చర్యలు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బాబు ప్రధాన కార్యదర్శి సన్నిధి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఎస్ మదనాచారి కోశాధికారి ఆత్కూరి శ్రీనివాస్ షేక్ మీరా కే సీతారాములు ఎండి ఖాజా మోయినుద్దీన్ టీ ప్రకాష్,ఎన్ రవికుమార్ పి శ్రీధర్ టి రమేష్ పి గమానియల్ ఎం సైదులు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నవోదయ శిక్షణకు ఆహ్వానం.

ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్



ప్రాథమిక స్థాయి నుంచి పోటీ పరీక్షలకు శిక్షణ .పిల్లల్లో పోటీ తత్వం పెంచేందుకు ప్రయత్నం . 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశం కోసం నవోదయ నోటిఫికేషన్ విడుదలైందని, నవోదయ ప్రవేశ పరీక్ష చాలా ప్రాముఖ్యమైన ప్రవేశ పరీక్ష అయినందున దీనికి తప్పకుండా శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ తల్లిదండ్రుల కోరిక మేరకు, పిల్లల ప్రయోజనార్థం నవోదయ ప్రవేశ పరీక్ష కోసం ఉచిత శిక్షణను ఈనెల 21వ తారీకు నుంచి ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పోటీ పరీక్షల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు రెండు గంటల పాటు నవోదయ శిక్షణ కార్యక్రమం ఉంటుందని, పిల్లల తల్లిదండ్రుల కోరిక మేరకు పాఠశాల సెలవు రోజుల్లో కూడా రెండు గంటల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈర్ల సమ్మయ్య తెలిపారు. పాఠశాలోని 4,5 తరగతుల పిల్లలను క్లబ్ చేసి, నవోదయ శిక్షణనిస్తామని, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4, 5 తరగతులలో చేరిన పిల్లలకు మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఊషన్నపల్లి, గంగారం, చుట్టు ప్రక్కల గ్రామాల పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి గ్రామంలోని పిల్లలతో పాటు వివిధ గ్రామాల్లో ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకొని, వారికి ప్రత్యేకంగా ఉచిత కోచింగ్ ఇస్తామన్నారు. తాను శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ పాఠశాలలో పని చేసిన సమయంలో అక్కడి పిల్లలకు నవోదయ ఉచిత కోచింగ్ ఇచ్చానని, తాండ్ర సాహస్ మిత్ర అనే విద్యార్థికి నవోదయలో సీటు వచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇతర వివరాలకు కింది ఫోన్ నంబర్ 9989733035 లో సంప్రదించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.

## పీర్ల పండగను విజయవంతం చేసిన భక్తులకు ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు ముజావర్ షేక్ సైదా

ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్



మొహరం పీర్ల పండగ సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలోని పీర్ల చావిడి వద్ద తొమ్మిది రోజులపాటు జరిగిన పీర్ల ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా 10వ రోజు బుధవారం సీఐ చరమంద రాజు పాల్గొని పీర్ల ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం భక్తులు ముజావర్లు పీర్లు అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి అగ్ని గుండాన్ని మూసి వేశారు. పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పీర్లను ఊరేగింపుగా మేళ తాళాలతో తీసుకువెళ్లి పీర్ల బావిలో వేయడం జరిగింది ఈ సందర్భంగా ముజావర్ షేక్ సైదా మాట్లాడుతూ పది రోజులపాటు పీర్ల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం శుభ పరిణామమని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులను తీర్చుకొని పండగను విజయవంతం చేశారన్నారు. పీర్ల పండగ కు సహకరించిన భక్తులకు వివిధ కుల సంఘాల నాయకులకు ప్రజలకు, ముస్లిం పెద్దలకు, పోలీస్, మున్సిపల్, వివిధ శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముజావర్లు షేక్ నాగుల్ మీరా, మొయిన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుద్దారం గండి లో ప్రత్యేక పూజలు



గోపాల్ పేట:-తొలి ఏకాదశి సందర్భంగా బుద్ధరంగండి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు బుధవారం మండలంలోని శ్రీ శ్రీ గండి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి ఉదయం నుంచే ప్రత్యేక సేవలు నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు అనంతరం బుద్ధర గ్రామంలో వీధుల గుండా పల్లకి సేవ నిర్వహిస్తూ భక్తి కీర్తనలతో సాగారు

## వైభవంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

వైష్ణవాలలో ప్రత్యేక పూజలు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు వైభవంగా వేడుకలు నిర్వహించుకున్నారు తెల్లవారుజామునే స్నానాది కార్యక్రమాలు ముగించుకొని నూతన వస్త్రాలు ధరించి తమ తమ గృహాలలో విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మూల స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం నూతన వస్త్రాలు అలంకరించి పెద్ద ఎత్తున పూలమాలలు సమర్పించి స్వామివారిని భక్తుల సందర్శనార్థం అనుమతించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పండ్లు ఫలహారాలు వస్త్రాలు పూలు తదితరవాటిని సమర్పించారు సంవత్సరంలో 24 ఏకాదశి రావడం అందరికి తెలిసిందే ముఖ్యంగా ఆషాడశుద్ధ ఏకాదశి మాత్రం హిందువులకు తొలి పండుగగా ఆచరిస్తారు. ఈ తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని ప్రజలు భక్తుశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు ఆలయంలో సామూహిక విష్ణు సహస్రనామాల పారాయణం నిర్వహించారు ఆలయ చైర్మన్ పల్లా మురళి సదాలక్ష్మి దంపతులు , వికాస తరంగిణి అధ్యక్షులు సాదుల సుగుణాకర్ తదితరులు పాల్గొని అభిషేక కార్యక్రమం పూజలు ప్రారంభించారు. అనంతరం ఆలయ అర్చకులు సావిత్రి శ్రావణ్ కుమార్ భక్తులకు తీర్థప్రసాలు అందజేశారు.

## జూలై 18న రుణమాఫీ సంబరాలు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

లక్ష లోపు రుణాలు మాఫీ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని దృశ్య శ్రవణ మాధ్యమం ఉన్న 14 రైతు వేదికలలో జూలై 18న రుణ మాఫీ సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఆదిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 18న గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రిచే రుణమాఫీ ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించి, రైతు వేదికలలో హాజరైన రైతులతో దృశ్య మాధ్యమం ద్వారా ముఖా ముఖి మాట్లాడనున్నారని, జిల్లాలో దృశ్య శ్రవణ మాధ్యమం ఉన్న 14 రైతు వేదికల ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చనీ తెలిపారు.జిల్లాలో పెద్దపల్లి మండలం రాఘవాపూర్, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, ఎలిగేడు మండల కేంద్రం ఎలిగేడు, జూలపల్లి మండలం తేలుకుంట, రామగుండం మండలం మేడిపల్లి, పాలకుర్తి మండలం ఎల్కలపల్లి, అంతర్గాం మండల కేంద్రం అంతర్గాం, ధర్మారం మండలం బొట్ల వనపర్తి, కమన్ పూర్ మండలం గుండారం, మంథని మండలం గుంజపడుగు, రామగిరి మండలం కల్వచెర్ల గ్రామాల్లోని రైతు వేదికలు, అలాగే ముత్తారం, ఓదెల, శ్రీరాంపూర్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో ఆయా మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
జిల్లా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో దంత సేవలు అందించాలి
ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లా ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్, ఫార్మసీ విభాగం, కంటి వైద్య విభాగం, దంత వైద్య విభాగం, టాయిలెట్లు, జనరల్ వార్డ్ లను కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేసేందుకు ఫైల్ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రి పారిశుధ్యం అంశంలో కొంత అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ రెగ్యులర్ గా టాయిలెట్లను శుభ్రం చేయాలని, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైయినేజిలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత ఇంజనీర్లకు తెలియజేసి మరమ్మత్తు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి పారిశుధ్య కాంట్రాక్టర్ కు వెంటనే మెమో జారీ చేయాలని, పారిశుధ్య కార్మికులు రెగ్యులర్ గా వచ్చి ఆస్పత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయని పక్షంలో వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి ఆపరేషన్ విభాగంలో అవసరమైన ఆప్తమాలజిస్ట్ మైక్రోస్కోప్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో ఇద్దరు దంత వైద్యులు అందుబాటులో ఉన్నందున జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య సేవలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించే మందుల చిట్టిలు, వారికి సరఫరా చేసిన మందుల వివరాలు పూర్తి స్థాయిలో ఈ- అవషదీలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే డైట్ వివరాలను ఆర్.ఎం.ఓ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని,రోగులకు ప్రతి రోజు గుడ్లు, నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

గురువారం రోజున ఉదయం 10 గంటలకు గోపాల్ పేట మండల కేంద్రంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి చెక్కులను పంపిణీ చేయనున్నారు

ఇట్టి కార్యక్రమానికి మండల నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

## బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్యా స్థలాన్ని పరిశీలించిన మల్టీ జోన్ ఐ జి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంభావి ప్రతినిధి/జులై 17:-





చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామం లో బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్యా సంఘటన స్థలాన్ని పరిశీలించిన మల్టీ జోన్ ఐ జి సత్యనారాయణ ,%ణ×+%, ఎస్పీ, సీఐ, ఎస్ఐ ల తదితరుల ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సమావేశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని ఆదేశించారని, అందులో భాగంగా సంఘటన స్థలాని పరిశీలించడం జరిగిందని అన్నారు. త్వరలోనే ఈ హత్య లో పాల్గొన్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పట్టుకొని శిక్షించడం ఖాయమని అన్నారు. ప్రత్యేక స్పెషల్ టీం తో కేసును చేధించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కేసు విషయంలో ఇన్వెస్టిగేషన్ పూర్తి అయ్యే వరకు రాజకీయ నాయకులు సమయమనం పాటించాలని అన్నారు.

## ఉచిత కోచింగ్ దరఖాస్తు తేదీ జూలై 31 వరకు పొడిగింపు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ప్రభుత్వ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా 10 నెలల పాటు ఇవ్వనున్న యు.పి.ఎస్.సి.-సివిల్ సర్వీసెస్ 2025 ప్రిలిమినరీ, మెయిన్స్ ఉచిత కోచింగ్ కొరకు దరఖాస్తు తేదీ గడువును జూలై - 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకొని %ష్ట్రజూం://ొబంఎషఅతీషశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ/ౌ+ూజౌజూూ=వస్త్రఱొతీష్‌ఱశీఅ24.ఎశీ% లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు స్టడీ సర్కిల్ వెబ్సైట్ %ంబంఎషఱతీషశ్రీవ.ఙశీ.ఱఅ% ను చూడాలని ఎం. నాగలైశ్వర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్షణీయం



సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, చిత్రపటాలకు పాలాభిషేకం సూర్యాపేట ఆర్.ఎం.పి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించడం హర్ష ణీయమని ఆర్.ఎం.పి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీ నరసయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు ఉచిత శిక్షణ ఇవ్వడం తో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేయాలని కోరారు. మారు మూల ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతాలలో విపత్కర సమయాల్లో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలను ఆదుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్ఎంపీలు పీఎంపీలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేలా కార్యచరణ రూపొందించాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి అభివృద్ధికి సహకరించారని తిరిగి మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వమే ఆర్ఎంపీలను గుర్తించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్, సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్.కె రెహమతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగ్ దేగౌడ్, ఉపాధ్యక్షులు రహమాతుల్లా,ఆర్గనైజింగ్ సెక్రటరీ జెర్రిపోతుల లక్ష్మణ్ మీడియా కోఆర్డినేటర్ గోకంటి రాజబాబు రెడ్డి, సూర్యాపేట జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న, తుంగతుర్తి జోనల్ అధ్యక్షుడు ఎస్.కె నాగుల్ మీరా, కోదాడ డివిజన్ కన్వీనర్ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు భువనగిరి లక్ష్మణ్ నాయుడు, హుజుర్నగర్ డివిజన్ కన్వీనర్ మరికంటి శ్రీనివాస్, వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు

## ఇది ప్రజాస్వామ్యమా లేక కాంగ్రెస్ దౌజన్యమా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్




కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

కడ్తాల్ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామీక చర్యనిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్కడ్తాల్ మండలంలోని కేజీబీవీ(%ఖ+దీఎ%) గురుకుల పాఠశాల భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న పలువురు కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ప్రజాప్రతినిధులను అడ్డుకుంటారని భయంతోటీ, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సజావుగా సాగనీవారనే నెపంతో(సాకుతో) బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మరియు నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని,ఇది ప్రజాస్వామ్యమా,లేక కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యమా గత ప్రభుత్వంలోనే పాఠశాల భవనం పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు 250 మంది విద్యార్థులు తరగతులు జరగనివ్వకుండా, పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రారంభోత్సవం పేరుతో నెలలకు నెలలు కాలయాపన చేసి పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బడుగు,బలహీన వర్గాలు,పేద విద్యార్థులు చదివేటటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,సరైనావసతులుకల్పించలాని,ఉపాధ్యాయులనియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజా గొంతుకలను నొక్కాలని చూస్తే సహించబోమని,ఇలాఅరెస్ట్ చేయడం సిగ్గుచేటని,అరెస్టు చేసి జైలులో ఉంచడం వల్ల నిజాలను అణిచివేయలేరని,ఇలా భయభ్రాంతులకు గురి చేస్తే ఈ ప్రజాస్వామిక రాజ్యంలో ఎవరు భయపడరని తెలిపారు.ఈరోజు కడ్తాల్ లో పోలీస్ స్టేషన్ ఉండగా తలకొండ పల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడంలో మతలబు ఏంటని? ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా లేక కాంగ్రెస్ ప్రభుత్వ రాక్షసత్వ నిరంకుశ పాలనలో ఉన్నామా అనే విధంగా నాయకుల స్వేచ్ఛను హరించి ముందస్తు అరెస్టులను చేయడం వెనక కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విఫలత్వం కనిపిస్తుందని.కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల పరిణామాలు తీర్వంగా ఉంటాయని హెచ్చరించిన బి ఆర్ ఎస్ నాయకులు ఇలా అరెస్టు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియకుండా చేయలేరని, బిఆర్ఎస్ నాయకులు ప్రజల మధ్య ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను , కాంగ్రెస్.నాయకులమాయమాటలను ఎప్పటికప్పుడుఎండగడతామని హెచ్చరించారు.

## మతప్రచారాన్ని అడ్డుకున్న హిందుత్వ శ్రేణులు




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం పొత్కపల్లి లో బుధవారం హిందుత్వ సంఘాలైన ఆర్ ఎస్ ఎస్, బీజేపీ, భజరంగ్ దళ్ లు క్రైస్తవ మతప్రచారాన్ని అడ్డుకున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కు చెందిన కొందరు మతప్రచారకుల ఆధ్వర్యంలో సుమారు 40మంది 6వాహనాల్లో మతప్రచారాన్ని నిర్వహిస్తూ ఇందుర్తి, శానగొండ గ్రామాల్లోని ఓ సామజిక వర్గానికి చెందిన వాడల్లో మతప్రచారం నిర్వహిస్తూ పొత్కపల్లి రైల్వే గేట్ వద్దకు చేరుకున్నారు.ఈ క్రమంలో క్రైస్తవులు మతప్రచారం నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న హిందూ సంఘాలు ఆర్ ఎస్ ఎస్, బీజేపీ, భజరంగ్ధల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అడ్డుకొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమాచారం అందుకున్న స్థానిక పోత్కపల్లి ఎస్సై జి. అశోక్ రెడ్డి ఇరువర్గాలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.క్రైస్తవులు గ్రామాల్లో మతప్రచారం నిర్వహిస్తున్నారనే విషయం ధ్రువీకరించడంలేదు.ఇరువర్గాలను కంట్రోల్ చేసేందుకు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి సీఐ, ఆర్ కృష్ణ సుల్తానాబాద్ సీఐ, జి సుబ్బారెడ్డి సుల్తానాబాద్ ఎస్ ఐ లు. శ్రావణ్ కుమార్. నరేష్, కాల్వశ్రీరాంపూర్ ఎస్ ఐ, ఓంకార్ యాదవ్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# తొలి ఏకాదశి భక్తులతో కిక్కిరిసిన ఘట్కేసర్ రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయం



ప్రజాగొంతుక న్యూస్ ఘట్కేసర్.

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం సమీపంలో ఉన్న శ్రీ రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు, తొలి ఏకాదశి విశేషత చెప్పుకోవాలంటే పండగల్లో తొలి ఏకాదశికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆషాఢ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిరోజు మహా విష్ణువు యోగ నిద్రలోకి వెళతాడు. విష్ణువు నిద్రకు ఉపక్రమించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అంటారు. అందుకే ఈ రోజంతా ఉపవాస నియమాలు పాటించి జాగరణ చేస్తారు. అనంతరం మహా విష్ణువు ధ్యానంలో ఉండి ద్వాదశి రోజున దాన, ధర్మాలు చేసి ఉపవాస దీక్ష విరమించాలి. తొలి ఏకాదశి రోజు పాటించే నియమాల వల్ల పాపాలు తొలగిపోతాయిని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో ఘట్కేసర్ మండలం సమీపంలోని శ్రీ రంగనాథ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది, భక్తులు ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టుప్రక్కల నుంచి వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయింది, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఘట్కేసర్ పోలీసులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం అలాగే ఎక్స్ ఎంపీటీసీ శ్రీశైలం ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. ఈ యొక్క తొలి ఏకాదశి పూజలో గుడి పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్లో బాలుడు పై వీధి కుక్కలు దాడి బాలురు మృతి

ప్రజాగొంతుక న్యూస్ జూలై 17, జవహర్ నగర్.

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభం శుభం ఎరుగని బాలుడు పై వీధి కుక్కలు దాడి చేయడంతో బాలుడు చికిత్స పొందుతూ మరణించాడు. ప్రజల భద్రతపై కనీస పట్టింపులేని కాంగ్రెస్ ప్రభుత్వం, వీధికుక్కల దాడిలో మరో చిన్నారి మృతి, గత 7 నెలల్లోనే వరుసగా 237 కుక్కల దాడులు జరిగినా ఎందుకు మౌనంగా ఉన్నారంటు, ఎందుకు అరికట్టడం లేదంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం పై అగ్రహించిన హైకోర్టు. అయినా ఏ మాత్రం చిత్తశుద్ధిలేని అధికార యంత్రాంగం, స్థానిక అధికారులు ప్రవర్తిస్తున్నారని తెలిపారు, అలాగే జరిగిన సంఘటన వివరాలు ప్రకారం... భరత్, లక్ష్మీదంపతులకు విహాన్ అనే 18 నెలల కుమారుడు ఉన్నాడు, జవహర్‌నగర్‌లోని ఆదర్శ్ నగర్లో కుక్కల దాడిలో విహాన్ నిన్న రాత్రి మరణించడం స్థానికంగా కలకలం సృష్టించింది, జవహర్‌నగర్‌లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని.. ఎన్నిసార్లు ఫిర్యా దు చేసినా అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో జవహర్ నగర్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో విహాన్ తల్లిదండ్రులకు వారి కుటుంబానికి అధికార ప్రభుత్వం వెంటనే తగిన న్యాయం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ గేటు ముందు ప్రతిపక్ష పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్, మేయర్, డిప్యూటీ మేయర్, అధికారులు రేపటి వరకు ప్రభుత్వం తరఫున, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తరఫున వారికి తప్పక న్యాయం చేస్తామని అందరి సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది, వారికి రేపు తగిన న్యాయం చేయకపోతే ప్రతిపక్షం తరఫున మరలా పోరాటం చేస్తామని తెలిపారు.



# మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

## అందించిన సామాజికవేత్త కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజాగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోన కొన్నే గ్రామంలో బండారు అజయ్ ఆనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసనిచ్చి అంత్యక్రియల గాను 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ఈ కార్యక్రమంలో భద్రయ్య, శ్రీకాంత్ కురాము ,కనకయ్య, పాసికంటి శ్రీశైలం, కుందారపు దశరథ ఎండి, ఇమ్రాన్, పసుల రమేష్, యం బాలస్వామి, నగేష్, తేలు వెంకటేష్, అంబాలా అంజయ్య, దాసారం కరుణాకర్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.!

ప్రజా గొంతుక న్యూస్ / బచ్చన్నపేట మండలం

ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారన్నారు. ఆగస్టు లోపే రెండు లక్షల రుణమాఫీ చేయడం లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని అన్నారు.జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆధైర్య పడవద్దు అండగా ఉంటాం ..




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యానాథ్ .

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని,కొన్నే గ్రామానికి చెందిన బండారి అజయ్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందడం తో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ 5000 రూపాయల ఆర్థికసహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడగగానే ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు,మాజీ సర్పంచ్ వేముల వెంకట్, సీనియర్ నాయకులు తాటికొండ నర్సింహా చారీ, పిట్టల ఇస్తారీ, ఉపాధ్యక్షుడు కొంక కనకరాజు, యూత్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, పిట్టల బిక్షపతి, బద్రి, రమేష్ రెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



## నేడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేక కార్యక్రమం

## బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ బచ్చన్నపేట మండలం

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు నేడు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మధ్యాహ్నం 3 గంటలకు బచ్చన్నపేట చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బచన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రస్తుత మరియు మాజీ జడ్పిటిసిలు, పిఎసిఎస్ ఛైర్మెన్, డైరక్టర్,ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ లు , ప్రజాప్రతినిధులు ,మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సోషల్ మీడియా,మైనార్టీ, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కోరారు.